ఈసెట్ కౌన్సెలింగ్‌కు షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఎపి ఈసెట్ -2025 ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్ సాంకేతిక విద్యాశాఖ, ఉన్నత విద్యా మండలి విడుదల చేసినట్లు శ్రీకాకుళం ప్రభుత్వ పాటిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ బేస్డ్ కౌన్సెలింగ్ ఈనెల 4వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈనెల నాలుగు నుంచి తొమ్మిదో తేదీ మధ్య అన్‌లైన్ పరిశీలన ఉంటుంది. పదో తేదీ లోపు ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది. 11వ తేదీ ఆప్షన్లు మార్పునకు అవకాశం ఇచ్చారు. 13న సీట్లు ఎలాట్‌మెంట్ ప్రకటిస్తారు. 14 నుంచి 17వ తేదీ మధ్య విద్యార్థులు కళాశాలలకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. 14వ తేదీ నుంచి క్లాస్ వర్క్ ప్రారంభిస్తారు. ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కళాశాలలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

గిరిజనుల భూముల రక్షణకు పోరాటాలు

- 10న మందస తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా
- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, గిరిజనులు

ప్రజాశక్తి - మందస

ఆంధ్ర, ఒడిశా సరిహద్దు గ్రామాల గిరిజనుల భూములకు రక్షణ కల్పించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మోహనరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గిరిజన సంఘం నాయకులతో కలిసి సరిహద్దు గ్రామాలైన దాల్సరి, గుడ్డుకోల, మద్దికళ్ళు, మాణిక్యపట్నంలో బుధవారం పర్యటించి గిరిజనులతో ర్యాలీ నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై స్థానికులు సిపిఎం నాయకులకు వినతిపత్రాలు అందజేశారు. ఒడిశా సరిహద్దులో ఉన్న దాల్సార్ గ్రామస్తులకు గతంలో మన ప్రభుత్వం ఇచ్చిన డి-పట్టా భూములు ఒడిశా ప్రభుత్వం ఆక్రమించుకుని ఫారెస్ట్ ఆఫీసు, కమ్యూనిటీ భవనం తదితర కార్యాలయాలు నిర్మించుకున్నాయని తెలిపారు. అయినా మన జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొండమీర గ్రామంలో గిరిజనులు సాగు చేస్తున్న భూములు, చెరువులను ఒడిశా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఒడిశా నుంచి వచ్చిన వారికి ఒక గ్రామాన్ని నిర్మించిందని తెలిపారు. సింగుపురంలోని శ్మశానాన్ని, మాణిక్యపట్నంలో భూములు, రోడ్లు ఒడిశా ప్రభుత్వం ఆక్రమించుకుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం వేసిన రోడ్లపై ఒడిశా ప్రభుత్వం రోడ్లు వేస్తున్నా, అధికారులు చోద్యం చూస్తున్నారని చెప్పారు. ఈ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి పలుమార్లు తీసుకొచ్చినా ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాణిక్యపట్నంలో గతంలో అంగన్వాడీ బిల్డింగ్‌కు తాళాలు వేశారని, దీన్ని అడ్డుకున్న వారిపై అక్రమంగా కేసులు కూడా పెట్టారని సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు పత్రాలు సృష్టించి గిరిజన భూములను ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. సిపిఎం నాయకులు గోవిందరావు, మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సరిహద్దు గ్రామాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని విమర్శించారు. జిల్లాలో ఐటిడిఎ లేకపోవడంతో గిరిజనులకు, గిరిజన భూములకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు రక్షణ కల్పించాలని, గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని, గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన సమస్యల పరిష్కారానికి ఈనెల పదో తేదీన మందస తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. గిరిజనులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సవర గురునాథ్, సవర ఫల్గుణరావు, సవర పరశు రాం, జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో నిర్దేశిత లక్ష్యాలు పూర్తి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - హిరమండలం

ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో నిర్దేశించిన లక్ష్యాలను చిత్తశుద్ధితో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సారవకోట మండలం కలటలోని ఒక కళ్యాణ మండపంలో టెక్కలి డివిజన్‌లోని తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు, హెచ్‌డిటిలు, ఆర్‌ఎస్‌డిటిలు, మండల సర్వేయర్లు, విఆర్‌ఒలతో టెక్కలి డివిజన్ స్థాయి సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మండలాల వారీగా ప్రజా సమస్యల పరిష్కార వినతులు, 22ఎ నిషేధ భూముల వివరాలు, ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్ తదితర రెవెన్యూ అంశాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కార వేదికలో (పిజిఆర్‌ఎస్) ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారంపై మండల గ్రీవెన్స్ మానిటరింగ్ అధికారి ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. విఆర్‌ఒలు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారునికి నోటీసు అందజేసి సమస్య పరిష్కరించాలన్నారు. 22ఎ నిషేధ భూములను గుర్తించి పరిష్కారానికి నివేదిక అందజేయాలని సూచించారు. 22ఎ ఎటువంటి కేసులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇళ్లస్థలాల రీ వెరిఫికేషన్‌ను పక్కాగా పూర్తి చేయాలని, ఇళ్లస్థలాల కోసం ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవి, అందుబాటులో ఉన్న భూమి వివరాలను సిద్ధం చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. రీ సర్వేలో ల్యాండ్ ఎల్‌పిఎం (ల్యాండ్ పాస్ మ్యాప్) గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. రైతుకు భూ హద్దులు నిర్ణయించుకుని ఎల్‌పిఎంలు చేసుకోవడం వల్ల రైతు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తాయన్నారు. ఎపి సేవ, మీసేవలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అంశాలు సత్వర పరిష్కారానికి క్షేత్రస్థాయి నుంచి ప్రతిఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ట్రైనీ సహాయ కలెక్టర్ డి.పృథ్వీరాజ్ కుమార్, జిల్లా భూ సర్వే, రికార్డుల నిర్వహణ అధికారి కె.రమేష్, ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డివిజన్ స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రైవేట్ పాఠశాలలపై అధికారుల వేధింపులకు నిరసనగా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ప్రైవేట్ పాఠశాలల బంద్ చేపడుతున్నట్లు ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు తెలిపారు. స్థానిక వికాస్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు పునరుద్ధరణ పొగిడింపు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా అవార్డుల మంజూరు, తల్లికి వందనం వర్తింపు వంటి ప్రభుత్వ చర్యలను అభినందించారు. కొందరు అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై అతిగా స్పందించి వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పాఠశాలలకు అనవసరంగా షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్రీ మెన్ కమిటీ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. తక్కువ ఫీజులతో తాము పాఠశాలలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ జ్యోతి భాస్కర్, కోశాధికారి అనంతరావు, మురళీకృష్ణ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు

వంశధార నీరు విడుదల

నీటిని విడుదల చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

హిరమండలం, పాతపట్నం: వంశధార ప్రాజెక్టు గొట్టాబ్యారేజీ నుంచి ఎడమ ప్రధాన కాలువ ద్వారా గేట్లు ఎత్తి సాగునీటిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఎమ్మెల్యేలు మామిడి గోవింద రావు, బగ్గు రమణమూర్తితో కలిసి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయ పనులకు రైతులకు ఇబ్బందుల్లేకుండా సకాలంలో సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఎడమ ప్రధాన కాలువ నుంచి సుమారు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. సాగునీటి సమస్య లేకుండా శివారు ప్రాంతాలకు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం గొట్టాబ్యారేజీ నీటి నిల్వలు, అవుట్ ఫ్లోను పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రవీంద్రబాబు, బి.ఆర్ వంశధార ప్రాజెక్టు సూపరింటెండెంట్ స్వర్ణకుమార్, ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అరవల రవీంద్రబాబు, వంశధార ప్రాజెక్ట్ కార్యనిర్వాహక ఇంజినీర్లు శేఖర్‌బాబు, సీతారాం నాయుడు, డిఇ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

'తొలి అడుగు'లోనే అభివృద్ధి

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేశామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండలంలోని కాపుగోదాయవలస పంచాయతీలో బుధవారం 'సుపరిపాలనతో తొలి ఏడాది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ కూటమి ప్రభుత్వం అమలు చేసినవి, వచ్చే నాలుగేళ్లలో చేయనున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. అనంతరం లక్ష్మీపురం పంచాయతీలో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు, సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారి నుంచి పాతపంచాయతీ భవనం వరకు, తర్లికోట, కాపుగోదయ్యవలసల్లో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, ఆర్అండ్‌బి అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : మండలంలోని తర్లిపేటలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్లిపేట జాతీయ రహదారి నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ఉపాధి హామీ నిధులు రూ.60 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ సుధాకర్, ఎఇఇ అంజిత్‌కుమార్, టిడిపి నాయకులు కింజరాపు హరివరప్రసాద్, బోయిన రమేష్, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, కర్రి అప్పారావు, పూజారి శైలజ, వి.శ్రీనివాస్, ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని నిమ్మాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో జంగిల్ క్లియరెన్స్ పనులు, సాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్షించారు. ఇటీవల వ్యవసాశాఖలో బదిలీలు సజావుగా నిర్వహించిన సందర్భంగా మంత్రిని డిఎంహెచ్ఒ కె.అనిత, వ్యవసాయశాఖ అధికరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ప్రజాదర్బాకు వినతలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో సాగునీరు అందించాలని కోరారు. సాగునీరు ఇబ్బందులు లేకుండా చూస్తామని, బుధవారం సాగునీటిని విడుదల చేశామని తెలిపారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సి) 2025 సంవత్సరానికి సంబంధించిన కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ (సిజిఎల్) పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేసిందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో గ్రూప్-బి, సి పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ జారీ అయిందని పేర్కొన్నారు. మొత్తం 14,582 ఖాళీలు ఉండగా, ఆగస్టు 13 నుంచి 30వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 4 రాత్రి 11 వరకు కాగా, ఫీజు చెల్లింపునకు గడువు ఈనెల ఐదో తేదీ రాత్రి 11 గంటలు అని స్పష్టం చేశారు. ఈనెల 9 నుంచి 11 వరకు దరఖాస్తు సవరణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ నోటిఫికేషన్ ద్వారా 37 రకాల ఉద్యోగాలు భర్తీ కానున్నాయన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, పోస్టల్ అసిస్టెంట్, ట్యాక్స్ అసిస్టెంట్, ఆడిటర్ వంటి పోస్టులకు అర్హతలు, ఫీజు, దరఖాస్తు విధానం తదితర వివరాల కోసం అభ్యర్థులు https://ssc.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, మై ఎస్ఎస్‌సి మొబైల్ యాప్ ద్వారానూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

వైద్యులపై ప్రభుత్వ కర్కశం

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

మాట్లాడుతున్న మాజీ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస

యువ వైద్యులపై టిడిపి కూటమి ప్రభుత్వం డాక్టర్స్ డే రోజునే కర్కశంగా వ్యవహరించిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విమర్శించారు. స్థానిక ప్రగతి భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన యువ వైద్యులపై పోలీసులు జులుం ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకుని, ఎంసిఐ పరీక్ష ఉత్తీర్ణులైన యువ వైద్యుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వం నిలిపివేయడం దారుణమన్నారు. తమకు వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని నిరసన తెలపడం తప్పు అవుతుందా అని ప్రశ్నించారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన వైద్యారోగ్యశాఖ మంత్రి వారిని హెచ్చరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యువ వైద్యుల డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు-2025 కోసం ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. https://nationalawardstoteachers education.gov.in/Login aspx వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు https://nationalawardstoteachers.education.gov.in/Login.aspx వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖాధికారికి సైతం అందజేయవచ్చని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఈనెల 13వ తేదీ లోపు, ఆఫ్‌లైన్‌లో ఎంఇఒలకు ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈనెల 25వ తేదీ లోపు ప్రాంతీయ ఎంపిక కమిటీ షార్ట్ లిస్టు సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు. జాతీయ జ్యూరీ ఎంపిక అనంతరం ఎంపికైన వారి ప్రకటన ఉంటుందని తెలిపారు.

దరఖాస్తుల పరిశీలనకు హాజరు కావాలి

రామ్మోహనరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఐటిఐ రెండో విడత కౌన్సెలింగ్‌కు శ్రీకాకుళం డిఎల్‌టిసి ఐటిఐకి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోపు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని డిఎల్‌టిసి అసిస్టెంట్ డైరెక్టర్ ఎండ రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు పరిశీలనకు హాజరైన వారు మాత్రమే కౌన్సెలింగ్‌కు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 558 మంది దరఖాస్తు చేసుకోగా, 285 మంది మాత్రమే పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని, 17వ తేదీ ఒంటి గంటలోపు ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలని పేర్కొన్నారు. లేకుంటే కౌన్సిలింగ్‌కు అనుమతించబడరన్నారు. 21న ప్రవేశాల కౌన్సెలింగ్ ఉంటుందని, పదో తరగతి మా ర్కులు, రిజర్వేషన్ రోస్టర్ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

ట్రిపుల్ ఐటిలో కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో నూజివీడు ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. ఈ ప్రక్రియకు వంద స్టాల్స్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి హాజరైన విద్యార్థులకు టోకెన్ ఇచ్చి కౌన్సెలింగ్ కేంద్రానికి అనుమతించారు. ఆర్‌జియుకెటి అడ్మిషన్స్ కన్వీనర్, రిజిస్ట్రార్ డాక్టర్ అమరేంద్ర కుమార్, డైరెక్టర్ బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కౌన్సెలింగ్ కన్వీనర్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు సాగే కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల మూడో తేదీతో ముగుస్తుందన్నారు. తొలి రోజు కౌన్సెలింగ్‌కు 517 మందికి గానూ 437 మంది హాజరయ్యారని తెలిపారు. ట్రిపుల్ ఐటి శ్రీకాకుళం క్యాంపస్‌కు సంబంధించి కౌన్సెలింగ్ ప్రక్రియ నూజివీడులో జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌జికెటియు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాన్ని అందజేస్తున్న ట్రిపుల్ ఐటి డైరెక్టర్ బాలాజీ

పేరు మార్పు

నేను, **BIREDLA SURESH, S/o BIREDLA SESHAYYA,** గొండ్యాల పుట్టుగ గ్రామం, పోస్ట్, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, 532322. నేను గత 15 సంవత్సరాలుగా ఆర్మీలో ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం హవలదర్‌గా విధులు నిర్వహిస్తున్న. నా మెడికల్ రికార్డ్స్ కోసం నా యొక్క భార్య ఇంటి పేరు **TADAKA JYOTHI** నుండి **BIREDLA JYOTHI** గా మారుస్తున్నట్లు మరియు నా తల్లి **BIREDLA SUSEELA** పుట్టిన సంవత్సరం మరియు పేరు తప్పులు లేకుండా సరిచేయించుకున్నాను అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాను.

CHANGE OF NAME

I, **KURUMOJI APPARAO** son of Late Kurumoji Chinnababu, Resident of Devupuram Village, Borubhadra Post, Nandigam Mandal, Srikakulam District, Andhra Pradesh State, PIN 532218 declare that in the service records of my son namely **HAV VENKATARAO KURUMOJI, Army No. 15677538L**, Address 19 InfDiv Sig Regt C/o 56 APO, my name has been wrongly recorded as **APPARAO** and while as my correct name as per Aadhaar Card is **KURUMOJI APPARAO** and my DOB has been wrongly recorded as **01.07.1962**, while as my correct DOB as per Aadhaar Card is **01.01.1956** vide certificate No. IN-APO4465777357624X, Dated 01.07.2025. Now I am applying for the correction of the same. Objection if any may be conveyed to Concerned Authority within seven days.

CHANGE OF NAME

I, **KURUMOJI KUMARI** wife of Kurumoji Apparao, Resident of Devupuram Village, Borubhadra. Post, Nandigam Mandal, Srikakulam District, Andhra Pradesh State, PIN 532218 declare that in the service records of my son namely **HAV VENKATARAO KURUMOJI, Army No. 15677538L**, Address 19 InfDiv Sig Regt C/o 56 APO, my name has been wrongly recorded as **KUMARI**, while as my correct name as per Aadhaar Card is **KURUMOJI KUMARI** and my DOB has been wrongly recorded as **01.07.1964**, while as mv correct DOB as per Aadhaar Card is **01.01.1966** vide certificate No. IN-APO4467543800501X, Dated 01.07.2025. Now I am applying for the correction of the same. Objection if any may be conveyed to Concerned Authority within seven days.

IN THE HON'BLE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE, SOMPETA. O.S.120/2023.

Between:
Goru Giridhara Rao ......Plaintiff
And:
Nagula Jagan Behara ......Defendant

NOTICE

To
Nagula Jagan Behara,
S/o late Kedar Behara, Business,
resident of Door No.14-3-23,
Pedda Palli Street, P.O:Sompeta,
Dist: Srikakulam.

Please take notice that the plaintiff herein filed the above suit against you for recovery of the amount of **Rs.3,27,500/-** with subsequent interest and costs before the above court, you appear either in person or though your Advocate on **31-07-2025 at about 10-30 A.M.** in the above court, failing which the matter will be decided as per law.

//BY ORDER//

K.S. PRASAD BABU
ADVOCATE,
MAIN ROAD, SOMPETA-532 284,
SRIKAKULAM DIST.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT ICHAPURAM O.S. No. 01/2025

Between:
Raghunath Gowda .....Plaintiff
And:
Bangari Sujatha and 2 others .....Defendants

SUIT SUMMONS U/0. V Rule 20 C.P.C

To,
D-1: Bangari Sujatha, W/o. late Bangari Ganesh aged about 40 years, Hindu, House hold duties R/o. Chitambarampeta, M. Thoturu Village, Ichapuram Mandalam, Srikakulam Dist. A.P.
D-2: Bangari Roshini, D/o. late Bangari Ganesh, aged about 19 years, Hindu, R/c, rest do.
D-3: Bangari Shirisha, D/o. Bangari Ganesh, aged about 18 years, Hindu, R/e. rest do, do Minor represented by her mother, Guardian 1st Defendant Sujatha as per the orders of the Court.

Whereas the above named plaintiff has instituted a suit against you for the relief shown in the plaint. You are hereby summoned to appear in this Court in person or by a Pleader duly instructed and able to answer all material questions on relating to the suit, or who shall be accompanied by some person, able to answer all such questions the **29 th day of July 2025 at 10-30 A.M** in the fore noon, to answer the claim, and as the day fixed for your appearance is appointed whose evidence and all the documents upon which you intend to rely in support of your defence.

Take notice that in default of your appearance on the day before mentioned. The suit will heard and determined in your absence, and Exparty,

(By Court Order)
S. L. NARAYANA
ADVOCATE, ICHAPURAM.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) AT SRIKAKULAM S.O.P. No.1 /2025

Between:
1) Dubaku Santosh Kumar
2) Dubaku Rajesh Kumar
3) Dunna Soujanya Bharati .....Petitioners
And:-
1) The Branch Manager, Canara Bank (Syndicate Bank) Srikakulam Branch.
2) The Branch Manager, Union Bank of India, (Andhra Bank) Kazipeta Branch, Warangal District Telangana-506005
3) The Post Master Kazipeta S.O, Warangal District Telangana-506005
4) Dubaku Punyavathi ......Respondents

PUBLIC NOTICE

నా క్లయింట్స్ మరియు పై పిటిషన్ లో పిటిషనర్లు అయిన 1) దుబాకు సంతోష్ కుమార్ 2) దుబాకు రాజేష్ కుమార్ 3) దున్న సౌజన్య భారతి R/at MIG -392, APHB కాలనీ, శ్రీకాకుళం టౌన్ & జిల్లా. సెల్ 9000313201 వారు ఇచ్చిన బోగట్టుపై యావన్మందికి తెలియజేయనది ఏయనగా నా క్లయింట్స్ మరియు పై పిటిషన్‌లో పిటిషనర్లుపై రెస్పాండెంట్లుపై వారి వద్ద తమ పిన్నిగారైన దుబాకు లేట్ వెంకట రావు గారి భార్య దుబాకు లేట్ లక్ష్మి గారి చెందిన డిపాజిట్ గా వున్నా F.D. బాండ్లు, పోస్టల్ R.D వగైరాల మొత్తం రూ.22,61,401/- (ఇరవై రెండు లక్షలు అరవై ఒక్క వేల నాలుగు వందల ఒక్క రూపాయి) లు తమకి రావలసినందున తమ పేరున Succession Certificate జారీ చేయవలసిందిగా సదరు పై Honourable Court వారిని కోరుతూ పై S.O.P. No:1/2025 దాఖలు చేసియున్నారు. పై రెస్పాండెట్లుకు గానీ ఇంకా ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు వున్నచో **తేది 11-07-2025 ఉ॥10:30 గం॥లకు** మీరు స్వయంగా లేదా ప్లీడర్ ద్వారా గానీ సదరు పై Honourable Court వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చవలేను.

SRI U. NAGAMANIKUMAR
ADVOCATE,
SRIKAKULAM, CELL-9440372477.

ఇన్‌ఛార్జి కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘంలోని ఇంజినీరింగ్, పారిశుధ్య అవుట్ సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల అమలు కొరకు సమ్మె చేపడుతున్నట్లు మున్సిపల్ కార్మికుల సంఘ నాయకుడు తాడి సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో ఇన్‌ఛార్జి కమిషనర్ జాన్సన్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం మున్సిపల్‌శాఖ మంత్రి, మంత్రుల సబ్ కమిటీ సభ్యులతో సమావేశం గురువారం జరగనుందని, ఈ సమావేశంలో తమ సమస్యల పరిష్కారం కాని యెడల 4వ తేదీ తరువాత రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు సమ్మెలోకి వెళ్తామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కార్మికులు కె.భాస్కరరావు, ఎన్. తారకేశ్వరరావు, జె.శ్రీనివాసరావు, వి.నారాయణరావు, జె.వాసు, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎఇ రాజు

గుంతలు పూడ్చివేత

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని అచ్చిపోలవలస కూడలిలోని నారాయణపురం కుడి కాలువ వంతెన వద్ద రహదారిపై ఏర్పడిన గుంతలను బుధవారం ఆర్అండ్‌బి ఎఇ పి.టి.రాజు ఆధ్వర్యంలో పూడ్చారు. వంతెన వద్ద రహదారిలో ఏర్పడిన గుంతల్లో వర్షపునీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడుతూ రాకపోకలు సాగించడంపై ఈనెల 2న ప్రజాశక్తి దినపత్రికలో 'ప్రయాణం సాగేదెలా' అంటూ ప్రచురించిన కథనంపై ఆర్ఎండ్‌బి అధికారులు స్పందించారు. రహదారిపై ఏర్పడిన గుంతలను వెట్‌మిక్సర్‌తో పూడ్చివేసి చదునుచేశారు. దీంతో ఎంతో కాలంగా రహదారిపై గుంతలు కారణంగా ఎన్నో ఇబ్బందులు, ప్రమాదాలు బారిన పడ్డామని, ఎట్టకేలకు అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయడం ఎంతో ఆనందంగా ఉందంటూ పలువురు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

అభినందిస్తున్న అశోక్, శివాజీ

టిడిపి మండల అధ్యక్షునిగా మడ్డు కుమార్

ప్రజాశక్తి- సోంపేట

టిడిపి మండల అధ్యక్షునిగా బారువకు చెందిన మడ్డు కుమార్ ఎన్నికయ్యారు. స్థానిక ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో బుధవారం సాయంత్రం ప్రభుత్వ విప్ అశోక్, మాజీ మంత్రి గౌతు శివాజీల ఆధ్వర్యాన టిడిపి మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సందర్భంగా మండలస్థాయి కమిటీ ఎన్నికకు సంబంధించి చర్చించారు. మండల పార్టీ అధ్యక్ష పదవికి తమను పరిగణలోకి తీసుకోవాలంటూ మదు రవికుమార్, జుత్తు పురుషోత్తం, బెల్లాన శ్రీకాంత్, నిట్ట గోపాల్, మడ్డు కుమారులు అభ్యర్థించారు. పాల్గొన్న కార్యకర్తల సూచన మేరకు పార్టీ మండల అధ్యక్షునిగా బారువకు చెందిన మడ్డు కుమార్‌ను మాజీ మంత్రి గౌతు శివాజీ ప్రకటించారు. త్వరలోనే మిగిలిన కార్యవర్గాన్ని ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అశోక్

భవిష్యత్ తరాలకు రచనలు అవసరం

ప్రజాశక్తి- కవిటి

'ప్రతి రచన భావితరాలకు ఓ దీపశిఖ, ప్రతి పుస్తకం భవిష్యత్ తరాలకు శాశ్వత మార్గదర్శి కావాలి' అని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. పర్యావరణ పరిశోధకుడు డాక్టర్ మద్ది విశ్వనాథరెడ్డి రచించిన 'షాలోయింగ్ ఇంపాక్ట్: ప్రాక్టికల్ పాత్వేస్ టు ఎ సస్టైనబుల్ ఫ్యూచర్ బియాండ్ యుటోపియా' అనే పుస్తకాన్ని మండలంలోని రామయ్యపుట్టుగలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై తన అంతరాత్మతో రాసిన రచన ద్వారా భవిష్యత్‌ను నిర్మాణాత్మక దిశలో నడిపించాలని రచయిత చేసిన ప్రయత్నాన్ని ప్రశంసించారు. ముఖ్యంగా ఉద్దానం వాసులకు కిడ్నీ వ్యాధుల రూపంలో ఎదురవుతున్న వైవిధ్యమైన సమస్యలకు పర్యావరణ మార్పులే మూలకారణంగా ఉండవచ్చన్న దృష్టికోణం అవసరమని అన్నారు. ఈ మేరకు ప్రజల్లో చైతన్యం పెంచే రచనలు వెలువడాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యావరణంపై పరిపక్వ అధ్యయనం చేసి, సామాజిక అభ్యున్నతికి దోహదపడే రచనలు వెలువడాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో బనారస్ హిందూ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎస్.వి.ప్రసాద్, కుసుంపురం మాజీ సర్పంచ్ బత్తిన కృష్ణారావు, రచయిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దిమ్మిడిజోలలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని దిమ్మిడిజోలలో బుధవారం పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. సర్పంచ్ సలానా దేవమ్మ, కార్యదర్శి కె.సంతోష్ కుమార్ పర్యవేక్షణలో పారిశుధ్య కార్మికులె కాలువల్లో పూడికలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సలానా కృష్ణారావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ దేశమ్మ

శ్రీకాకుళం రూరల్ : రక్షిత పథకాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

రాష్ట్ర ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

నైరా సాలిహుండం, కిల్లిపాలెం రక్షిత మంచినీటి పథకాలు సక్రమంగా పని చేస్తున్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని నైరాలో బుధవారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటి సామర్థ్యం మేరకు పూర్తిస్థాయిలో గ్రామాలకు తాగునీరందించే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నైర రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించి, నిర్వహణ, పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మూడు తాగునీటి పథకాలపై సమీక్షించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నైర రక్షిత మంచినీటి పథకం సక్రమంగా పనిచేయలేదని, పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరగలేదన్నారు. తాము తీసుకున్న చర్యలతో ఇప్పుడు పథకం సక్రమంగా పని చేస్తోందన్నారు. త్వరలోనే రెయిలింగ్ నిర్మాణం చేపడతామని, పథకం పరిధిలోని అన్ని హాబిటేషన్లకు తాగునీరు అందజేస్తామన్నారు. ఈ పరిశీలనలో అయనతో టిడిపి నాయకులు అరవల రవీంద్ర, సీర రమణయ్య, ఎం. శ్రీనివాసరావు, ఎంపి డిఒ శైలజ, ఇఒపిఆర్‌డి సూర్య నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇఇ ఝాన్సీ, ఎఇ చంద్రకళ, అధికారులు, నాయకులున్నారు. మండలంలోని వెంకటాపురంలో రోడ్లను ప్రారంభించారు. రూ.46 లక్షలతో గార, చింతాడకు రోడ్డు అనుసంధానంగా ఉంటుందన్నారు. ఏడాదిలో రూ.80 లక్షల వరకు గ్రామ అభివృద్ధికి ఖర్చుచేశామని, ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేస్తామన్నారు.

పొందూరు: రాష్ట్ర ప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండ లంలోని ధర్మపురంలో బుధవారం టిడిపి ఆధ్వర్యంలో సుపరి పాలనలో తొలి అడుగు పేరుతో 'డోర్ టూ డోర్' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను, చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, మాజీ ఎఎంసి చైర్మన్ అన్నెపు రాము, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన వెంకటసత్యనారాయణ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకరభాస్కరరావు, మండల టిడిపి కార్యదర్శి వండాన మురళీ, ఉపాధ్యక్షుడు బాడాన శేషగిరి, నాయకులు సువ్వారి మధు, అనకాపల్లి శ్రీరంగనాయకులు, సుమంత్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నరసన్నపేట : పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

నరసన్నపేట : మండలంలోని తామరాపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, నియోజకవర్గ అబ్జర్వర్డ్ కొయిలాడ వేంకటేష్, బిసిసెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, నరసన్నపేట, పోలాకి టిడిపి మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు పాల్గొన్నారు.

పొందూరు : తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే రవికుమార్, నాయకులు

కొత్తూరు : కొత్తూరులోని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆధ్వర్యాన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, లోతుగెడ్డ కృష్ణ, చోడవరపు రాము, శమ్మాన ఉదయ్‌కుమార్, లోతుగెడ్డ సింహాచలం, టొంపల వెంకటరావు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలోని శాసనంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, దల్లి ప్రసాద్‌రెడ్డి రెయ్యి ప్రీతిషి చంద్ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రమణ

అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణకై కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు జూలై 9న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి. రమణ పిలుపునిచ్చారు. మండలంలో అరిణామ అక్కివలస వద్ద గల శ్యామ్ పిస్టన్స్ ప్లాంట్ 3 వద్ద సమ్మె పోస్టర్ ఆవిరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలు పాటు కార్మిక వర్గం పోరాడి అశేష త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి మోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి వేసిందన్నారు. కార్మిక సంఘాలను బలహీనం చేసి యాజమాన్యాల శ్రమ దోపిడీని మరింత పెంచుకోవడం కోసం, పెట్టుబడిదారులకు ఉద్యోగులను, కార్మికులను బానిసలుగా మార్చేవిధంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు తెచ్చిందన్నారు. ప్రజాధనంతో నిర్మించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ పరిశ్రమలు, రైల్వేలు, బ్యాంకులు, ఎల్.ఐ.సి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రైవేటీకరణను వేగవంతంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ల అనుకూల విధానాలు అవలంభిస్తుందన్నారు. కార్యక్రమంలో యునియన్ నాయకులు ఎం.సూర్యనారాయణ, ఎస్.దుర్గారావు, పి.శ్రీనువాసరావు, కె.సంతోష్‌కూమార్, ఎ.వైకుంఠం, ఎస్.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గార: కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, స్కీంవర్కర్లందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై 9న అఖిలభారత సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ జల్లు కాంచన పిలుపునిచ్చారు. స్థానిక ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ జూలై 9న గార మండల కేంద్రంలో సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెలో అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన, విఒఎలు, ఆటో, భవన నిర్మాణ తదితర కార్మికులు, స్కీంవర్కర్లు పాల్గొనాలని కోరారు. మండల నాయకులు పి.రమణమ్మ, కె.అప్పన్నమ్మ, పి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

మెళియాపుట్టి : ఈ ఏడాది అన్ని పంటల ధరలు పడిపోయి రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో పడిందని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పోలాకి ప్రసాదరావు అన్నారు. మండలంలోని చాపరలో ఈ నెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మె విజయవంతంపై పోస్టర్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలు రైతుల రుణాలు రద్దు చేయాలని అన్నారు. ఉపాధి హామీ 200 రోజులు పని కల్పించి రోజు కూలీ రూ.600కు పెంచాలని అన్నారు. కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన మార్కెట్ పాలసీని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దారపు దామోదర్, దుర్వాసులు, నారాయణ, ఉమామహేష్, నిరంజన్, బి.దుర్గారావు, ఐ.సింహాద్రి, రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : పోస్టర్లను పంపిణీ చేస్తున్న ప్రసాదరావు

గార : మాట్లాడుతున్న కాంచన

స్వాధీనం చేసుకున్న వాహనాలతో ఎస్ఐ, పోలీసు సిబ్బంది

చోరీ వాహనాలు కలిగి ఉంటే చర్యలు

ప్రజాశక్తి- బూర్జ

చోరీకి గురైన వాహనాలను కలిగి ఉంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రవల్లిక హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఒవిపేటలో ఇంటింటా నాకాబంది కార్యక్రమంలో భాగంగా తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎవరైనా సంబంధిత పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనాలు కలిగి ఉన్నా, చోరీకి సంబంధించి వాహనాలను పరిశీలించారు. ఎవరైనా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా, చోరీకి గురైన వాహనాలు కొనుగోలు చేసిన అటువంటి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చినా, మైనర్లు వాహనాలు నడిపినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ నియమ నిబంధనలను ద్విచక్ర వాహన దారులు పాటించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 10 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈమెతో పాటు ఎఎస్ఐ పి.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

పీజీ డిప్లొమో ఇన్ గాంధీయన్ సోషల్‌వర్క్ కోర్సుల్లో ఈ ఏడాది ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత తెలిపారు. రెండు సెమిస్టర్లుగా మధ్యాహ్నం రెండు నుంచి నాలుగున్నర వరకూ ప్రతిరోజూ నిర్వహించనున్న ఈ కోర్సుకు సంబంధించిన తరగతులు ఈ నెల 21 నుంచి ప్రారంభమవుతాయన్నారు. 30 సీట్లు గల ఈ కోర్సులో ప్రవేశం పొందేందుకు ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. రూ.2 వేలు ఫీజుగా చెల్లించి జులై 15లోగా దరఖాస్తులు నేరుగా బిఆర్ఎయుకు అందజేయాలన్నారు. ప్రవేశాల కోసం కౌన్సిలింగ్ ఈ నెల 20న నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సోషల్‌వర్క్ విభాగాధిపతి డా.యు.కావ్య జ్యోత్స్న, అధ్యాపకులు డా. కె.శ్యామల 7893054967 నంబర్‌కు సంప్రదించాలని సుజాత సూచించారు.

ముగిసిన డిఎస్‌సి పరీక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

గత నెల 6వ తేదీ నుంచి జిల్లాలో కొనసాగుతున్న డిఎస్‌సి పరీక్షలు బుధవారంతో ముగిశాయి. జిల్లాలో ఆరు ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలు నరసన్నపేట కోర్ టెక్నాలజీస్, ఎచ్చెర్ల వెంకటేశ్వర, చిలకపాలెం శివానీ, రాజాం జిఎంఆర్, టెక్కలి ఐతమ్, బరంపురం ఎస్ఎంఐటిల్లో 178 షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించారు. జిల్లా నుంచి 37,982 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. చివరి రోజు బుధవారం రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించారు. మొదటి షిఫ్టులో 630 మందికి 604 మంది హాజరయ్యారు. రెండో షిఫ్టులో 469 మందికి 451 మంది హజరయ్యారు. విద్యాశాఖ అధికారులు పరీక్షలను పర్యవేక్షించారు.

డిటిగా శంకరరావు

నందిగాం : తహశీల్దార్ కార్యాలయం డిటి వాన శంకరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పాతపట్నంలో ఎన్నికల డిటిగా విధులు నిర్వహించి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈయనకు విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

శంకరరావు

పూడికతీత పనులకు నిధుల మంజూరు

ఆమదాలవలస: నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలం యరగాం, పురుషోత్తపురం వంశధార కాలువలో పూడికతీత పనులకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. కాలువలో పది పనులు నిర్వహించ డానికి జిల్లా మినరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.42.80 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వంశధార కాలువలో 10 పూడికతీత పనులు చేయటం వలన రైతులకు సాగునీటి కష్టాలు తీరి ఖరీఫ్‌కు పూర్తిస్థాయిలో సాగునీరు అందించ డానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. కాలువ పూడికతీత పనులకు నిధులు మంజూరుకు సహకరించిన సిఎం చంద్రబాబు, నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే కూన రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మూగజీవాలకు సత్వర సేవలు

బూర్జ: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మూగజీవాలకు సత్వర వైద్య సేవలను అందించేందుకు తనవంతుగా కృషి చేస్తానని మండలంలోని కొల్లివలస పశు వైద్యాధికారి హేమ తెలిపారు. నూతన పశువైద్యురాలిగా బాధ్యతలను చేపట్టానని, ఈ ప్రాంతంలో ఉన్న మూగజీవాలకు అన్ని సమయాల్లోనూ సకాలంలో వైద్యసేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటా నన్నారు. అలాగే మూగజీవాలకు సంక్రమించే వ్యాధులకు సంబంధించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు.

హేమ, పశువైద్యాధికారి

నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు

ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి ఫిట్నెస్‌కు వాహనాలు వెళ్లడం తీవ్ర వ్యయప్రయాసలతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇచ్ఛాపురంలోనే ఫిట్నెస్ చేయించాలని ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని లొద్దపుట్టి తులసమ్మ ఆలయం వద్ద బుధవారం ప్రారంభించిన నిరసన ర్యాలీ పాత చెక్‌పోస్టు, అమీన్‌సాహెబ్‌పేట, పురుషోత్తపురం జాతీయ రహదారి మీదుగా ఇచ్ఛాపురం వరకు చేపట్టారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని మారుమూల నుంచి వందలాది ఆటో డ్రైవర్లు తరలివచ్చారు. ముందుగా సిఐటియు నాయకులు బంగారు లక్ష్మీనారాయణ, ఆటో యూనియన్ నాయకులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో ఫిట్నెస్ కోసం 130 కిలో మీటర్లు దూరం వెళ్లి... మళ్లీ అదే కిలోమీటర్ల దూరం రావడంతో ఆర్థికభారం, వ్యయప్రయాసలకు లోనవుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై ప్రభుత్వం విప్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కానీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి మార్పు ఉత్తర్వులు రాకపోవడంతో అన్ని యూనియన్లతో కలిసి ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ ఆవేదన అర్థం చేసుకొని ఫిట్నెస్ ఇచ్ఛాపురం రవాణా కార్యాలయంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బడే మోహన్, ఉలాసీ ఎర్రయ్యారెడ్డి, హరి, శాంతారావు, బిమో డోలాయి, పి.కృష్ణారావు, ముకుందరావు, శేఖర్, హరి, బి.నారాయణ, వి.రామారావు, బారువా, సోంపేట, కొర్లాం, కంచిలి, ఎం.ఎస్.పల్లి, కవిటి, రాజపురం, ఈదుపురం, లొద్దపుట్టి, ఇచ్ఛాపురం గ్రామాల నుంచి ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మూలపేట పోర్టు వైసిపి ఘనతే

టెక్కలి రూరల్: జిల్లా అభివృద్ధి చెందాలనే దృఢ నిశ్చయంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి టెక్కలి నియోజకవర్గ సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు మంజూరు చేసి త్వరితగతిన పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారని టెక్కలి వైసిపి సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. బుధవారం టెక్కలి జాతీయ రహదారి నుంచి మూలపేట వరకు కొత్తగా నిర్మాణం చేపట్టిన పోర్టు రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతాంగానికి ఇబ్బందులు లేకుండా కల్వర్టు నిర్మించి వంశధార నీరు అందజేయాలని డిమాండ్ చేశారు. 40 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో పదవులు అలంకరించిన అచ్చెన్నాయుడు పోర్టు ప్రాంతానికి వెళ్లి జగన్మోహన్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ మతిభ్రమించి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా జగన్మోహన్ రెడ్డిని వెయ్యి అడుగుల లోతులో పాతేస్తామని అంటున్న అచ్చెన్నాయుడిని ఎన్ని అడుగుల లోతులో పాతిపెట్టాలో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కంపెనీతో అచ్చెన్నాయుడుకు వాటాలు తేలే వరకూ పనులు నిలుపుదల చేయించారని ఆరోపించారు. వైసిపి మండల అధ్యక్షులు హనుమంతు వెంకటేశ్వరరావు, సత్తారు సత్యం, పేడాడ రమేష్, మొదుగువలస గణపతిరావు, పేడాడ శ్యామలరావు, పీత రమణ, కె.జీవన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిలక్

పాఠశాలను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని కోటపాలేం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు బుధవారం పరిశీలించారు. అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు రుచిగా, పరిశుభ్రంగా వండి పెట్టాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీలో తాగునీటి ట్యాంక్‌ను పరిశీలన చేశారు. తాగునీటి క్లోరినేషన్ టెస్ట్ చేశారు. ప్రజలకు వర్షకాలంలో ఎటువంటి డయేరియా, కలరా, జ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. అలాగే ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్‌పై అవగాహన కల్పించారు. ఇళ్లల్లో చెత్తను తడి, పొడిగా వేరుచేసి క్లాప్‌మిత్రకు అందించాలని, తద్వారా పరిసరాలు పరిశుభ్రత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ వి.ప్రకాశరావు, కార్యదర్శి ఆర్.శ్రీధర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపు

సరుబుజ్జిలి: మండలంలోని సవలాపురం జంక్షన్‌కు సమీపంలోని బురిడివలస కాలనీ వద్ద మద్యం షాపు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్యం షాపుకు సమీపంలో ఆలయం ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆలయానికి వెళ్లే రహదారి పొడుగునా మద్యం ప్రియులు కూర్చుని మద్యం సేవిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు తెలిపారు. ఆలయానికి వెళ్లే రహదారి పొడుగునా మద్యం సీసాలు, మాంసాహారంతో నిండిపోతున్నాయని పలువురు మహిళలు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జనావాసాలకు సమీపంలో ఆర్అండ్‌బి రహదారి పక్క గుడికి ఎదురుగా మద్యంషాపు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ చోద్యం చూస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని మార్చాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం

నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

పాఠశాలను తరలించొద్దని ధర్నా

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని గాజుల కొల్లివలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆర్ఆర్ కాలనీ పాఠశాలలో విలీనం చేయవద్దంటూ గ్రామస్తులు నిరసన చేపట్టారు. బుధవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి పాఠశాల గేటు ముందు విలీనం వద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన పాఠశాలలో ప్రస్తుతం 30 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇటువంటి పాఠశాలను తరలించకుండా న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఎన్నోఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాలను ఆరుగురు విద్యార్థులు ఉన్న ఆర్ఆర్ కాలనీ పాఠశాలలో 3, 4, 5 తరగతులను విలీనం చేయడం భావ్యం కాదన్నారు. ఈ సమస్యపై ప్రజా ప్రతినిధులకు, విద్యాశాఖ అధికారులకు విన్నవించడం జరిగిందని, పున్ణ పరిశీలన చేసి పాఠశాలను తరలించకుండా ఇక్కడే ఉంచాలని గ్రామస్తులు, విద్యార్థులు ముక్త కంఠంతో కోరారు.

రక్తదానం చేస్తున్న యువకులు

కుంచాలపేటలో రక్తదానం

ప్రజాశక్తి- కొత్తూరు

ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జన్మదిన సందర్భంగా టిడిపి నాయకులు బామిడి రాజు ఆధ్వర్యాన కుంచాలపేట లక్ష్మీరాజ్ ఫంక్షన్ హాల్‌లో రక్తదానం శిబిరం నిర్వహించారు ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే తనయుడు సాయి గణేష్ ప్రారంభించారు. ఈ మేరకు 60 మంది యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అగతముడి మాధవరావు, నాయకులు ఆగతముడు అరుణ్ కుమార్, పి.లక్ష్మణరావు, టి.తిరుపతిరావు, దశరథ, పాగిరి రవి పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న రాజు

రాజు ఆర్థికసాయం

ప్రజాశక్తి- కొత్తూరు

భగత్ సింగ్ ట్రస్టుకు రూ.50 వేలు చెక్కును మండలంలోని ఒంద్రుజోలకు చెందిన సామాజిక వేత్త బామిడి రాజు బుధవారం సభ్యులకు అందజేశారు. అలాగే రెడ్‌క్రాస్ సొసైటీకి రూ.12,500 చెక్కును అందజేశారు. అడవి కొత్తూరు ఎంపిపి స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐ చింతాడ ప్రసాదరావు, ఎస్.హరికృష్ణ, పి.రవి, కార్యదర్శులు పాల్గొన్నారు.

'సుపరిపాలన తొలి అడుగు'పై శిక్షణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- సారవకోట

మండలంలోని అడ్డపనస టిడిపి కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగుపై కార్యకర్తలకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. తొలి అడుగులో పాల్గొని పాల్గొని కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంగా చేసిన కార్యక్రమాలు, రానున్న నాలుగేళ్లలో చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనమయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలనూ అమలు చేస్తున్నామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, నియోజకవర్గ అబ్జర్వర్ కొయిలాడ వెంకటేష్, బిసి సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజకుమార్, టిడిపి మండల అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సురవర తిరుపతిరావు, సాధు చిన్నికృష్ణనాయుడు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌ఛార్జిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్వపరిపాలన తొలి అడుగుపై టిడిపి మండల అధ్యక్షులు పద్మనాభం కోరారు. స్థానిక గ్రామదేవత ఆలయంలో కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. మండలంలోని డొంకూరులో నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కామేశ్వరరావు, దక్కత ఢిల్లీరావు, దక్కత శ్రీను, మెరుగు సూర్యనారాయణరెడ్డి, దుపాన సూర్యనారాయణరెడ్డి, సహదేవ్‌రెడ్డి లోహిదాస్, పెద్దిన బాబ్జీ, కాళ్ల గోపి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

టిడిపి బలోపేతమే లక్ష్యం

ఎమ్మెల్యే కూన రవికుమార్

ప్రజాశక్తి- పొందూరు

టిడిపి నాయకులను, కార్యకర్తలను సమన్వయపరిచి పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అధిష్టానం ఆదేశాల మేరకు మండల స్థాయి విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఒక కల్యాణ మండపంలో బుధవారం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు నాయకులు, కార్యకర్తలతో పార్టీలో సమస్యలు, ఇబ్బందులపై చర్చించారు. ప్రజలకు సేవ చేయాలంటే అధికారం ఉండాలని, అధికారం కోసం ప్రాణాలొడ్డయినా కష్టపడాలన్నారు. మండల కార్యవర్గంపై కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను సేకరించారు. సమావేశంలో నియోజక పరిశీలకులు వజ్జ బాబూరావు, టిడిపి మండల అధ్యక్షులు చిగులపల్లి రామ్మోహన్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, టిడిపి నాయకులు సీపాన శ్రీ రంగనాయకులు, అన్నేపు రాము, చినరంగా, శంకర్ భాస్కర్, వాసుదేవరావు, బాడాన గిరి, వి.మురళి, గాడు నారాయణరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటల ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని రైతులు పంటల ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని మండల ఎఒ మెట్ట మోహనరావు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన సందర్భాల్లో ఇన్సూరెన్స్ పథకం రైతులకు ఆర్థిక రక్షణ కల్పిస్తుందన్నారు. తుపానులు, అకాల వర్షాలు, కరువు వంటి అనూహ్య వాతావరణ పరిస్థితుల వలన పంటలకు నష్టం వాటిల్లినప్పుడు వాస్తవ నష్టాన్ని అంచనా వేసి రైతులకు బీమా పరిహారం అందించబడుతుందన్నారు. ప్రభుత్వం ఎంపిక చేసిన పంటలను సాగుచేస్తూ, నిర్ణీత గడువులోగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ పథకానికి అర్హులేనని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రీమియం వరికి ఒక ఎకరానికి రూ.160 చెల్లిస్తే 40 వేలు వరకు బీమా పొందుతారన్నారు. వరి పంటకు ఆగస్టు 15లోపు ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. మొక్కజొన్న పంటకు ఒక ఎకరానికి రూ.66 చెల్లిస్తే రూ.33 వేలు వరకు బీమా పొందవచ్చునన్నారు. మొక్కజొన్న పంటకు జూలై 31లోపు ఇన్సూరెన్స్ చెల్లించాలని తెలిపారు. మీసేవ, సిఎస్‌సి బ్యాంకుల వద్ద సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ దగ్గర ఇన్సూరెన్స్ కట్టుకోవచ్చునని తెలిపారు. బ్యాంకు ద్వారా పంట రుణాలు తీసుకునే రైతులు పంట ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు.

బియ్యాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ మురళీమోహన్

నాణ్యమైన బియ్యమే వాడాలి

ప్రజాశక్తి- కవిటి

విద్యార్థులకు నాణ్యమైన బియ్యమే వాడాలని, వాటిలో తేడా ఉంటే తమకు సమాచారం అందించాలని తహశీల్దార్ మురళీమోహన్ అన్నారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇటీవల అందించిన బియ్యం నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉండడమే కాకుండా విద్యార్థులు తినడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్ని ప్రజాశక్తి ద్వారా తెలుసుకున్న తహశీల్దార్ బుధవారం వాటిని తనిఖీ చేశారు. ఈ మేరకు కొత్తగా సరఫరా చేసిన బియ్యంలో చాలా వరకూ లోపాలు గుర్తించిన ఆయన ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెంటనే నాణ్యమైన బియ్యం అందిస్తామని తెలిపారు. అనంతరం వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనంలో రాజీ లేదని, భోజనం నాణ్యతలో తేడా వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్‌ఒ సల్ల నారాయణ, ఉపాధ్యాయులు జానకిరావు, శర్మ, దీనారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే కీలకం

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం క్యాంపు కార్యాలయంలో మండలం సంచాం గ్రామ పంచాయతీ కార్యకర్తలతో కార్యకర్తే కీలకం సమావేశంలో భాగంగా బుధవారం కార్యకర్తలతో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి ధైర్యం, బలం కార్యకర్తే అన్నారు. పార్టీకి కార్యకర్తలు చేసిన త్యాగం మరువలేదన్నారు. కూటమి ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి జగన్నామ స్వరం పలుకుతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అణిచివేసే ప్రయత్నంలో భాగంగా కుట్ర జరుగుతుందన్నారు. ఏ ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు చేయకుండా సుపరిపాలనకు తొలి అడుగు అంటూ గడప గడపకు వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని ప్రతి ఒక్క కార్యకర్త బలంగా తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గొర్లె శ్రీనివాసరావు, ఎచ్చెర్ల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మజ్జి రమేష్, సర్పంచ్ ప్రతినిధి రెడ్డి రాము, బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పిల్ల ఆనంద పాత్రో, నాయకులు రెడ్డి ఆనంద్, మీసాల రాము(పండు), రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మాట్లాడుతున్న జనార్ధనరావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వంతో పాటు ప్రజలందరి బాధ్యతని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి జనార్దనరావు అన్నారు. బుధవారం పట్టణంలోని లక్ష్మీ నగర్ మున్సిపల్ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక జోన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం స్వావలంభన కోసం జనవిజ్ఞాన వేదిక ప్రజానీకంలో చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. సైన్సు ఉద్యమ అభిమానులు జనవిజ్ఞాన వేదిక సభ్యులుగా చేరాలన్నారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక జిల్లా పాటర్న్ బొడ్డేపల్లి మోహనరావు మాట్లాడుతూ సంస్కరణలకు గురై నాశనం అవుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాల్సిన కర్తవ్యం అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ పర్యావరణ విధ్వంసం జరుగుతుందని, దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ పెరగడం, విపత్తులు ఏర్పడి మానవాళికి ఇతర జీవరాసులకు తీవ్ర నష్టం జరుగుతుందని దీని నివారణకు మొక్కలు పెంచాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.ఎ.రాములు, లక్ష్మీ నగర్ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం పి.వి.రమణమ్మ, గేదెలవానిపేట మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం బొడ్డేపల్లి రామకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టివిటి భాస్కర్, యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి పి.మురళీధర్, తమ్మినేని సూర్యనారాయణ, సైకతశిల్పి గేదెల హరికృష్ణపాల్గొన్నారు.

కెజిబివికి పరుపులు వితరణ

ఇచ్ఛాపురం : పటటణంలోని కెజిబివికి రోటరీ క్లబ్ 250 పరుపులు వితరణ చేశారు. ప్రిన్సిపాల్ పొన్నాడ శిరీష అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు బాలికలకు పరుపులను అందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు రాజ్‌కుమార్, దినేష్, కాదా రామకోటి, తిప్పాన మోహన్, వెంకటేష్, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, గోపీచౌదరి, గోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పరుపులను అందజేస్తున్న సభ్యులు

కూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారులు

అలరించిన కూచిపూడి నృత్యం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు చిన్నాగురుస్వామి దంపతుల ఆధ్వర్యాన నాట్య మయూరి, నాట్య గురువు బలివాడ శృతి పట్నాయక్ పర్యవేక్షణలో 45 మంది చిన్నారులచే కూచిపూడి భరతనాట్యం, జానపద గీతాలు, ఒరియా సంబల్పురి నాట్యాలతో ప్రజలను మంత్రముగ్ధులను చేశారు. డాన్స్ టీచర్స్ కావ్య, శైలు, పూజ, జయ, శ్వేత, లక్ష్మి, చిన్నారులు లిఖిత, సింధు, పల్లవి, ప్రీతి, దీపిక, మధుశ్రీ, రమ్యశ్రీ, జైత్రి, ప్రణవి, స్రవంతి, సంజన, నిహారికశ్రీ, దీక్షిత, తనుశ్రీ, రమ్య, శోభన, సాయి, అక్షిత, ధరణి, వర్మ, శ్రావ్య, విద్య, మౌనిక, అలేఖ్య, శ్రీనిధి, రేష్మ, జాహ్నవి, జ్వాలా, దిల్లేశ్వరి, అంకిత, జెస్సికా, హారిక, సౌమ్య, సాన్విక, నిష, ప్రజ్వలితలు పాల్గొన్నారు. పలు సంబల్పూరి ఒరియా పాటలతో పాటు పల్లె పాటలతో ప్రేక్షకులను అలరించారు. జగన్నాథ స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి బెండి రామారావు నృత్యకారులను సన్మానించి మెమొంటోలు అందజేశారు.

లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్

మంత్రి లోకేష్‌తో ఎన్ఇఆర్

రణస్థలం రూరల్: ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. మండలంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు పురోగతి, నియోజకవర్గంలో ఉన్న విద్యాసంస్థలు ట్రిపుల్ ఐటి, అంబేద్కర్ యూనివర్సిటీల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలల మెర్జింగ్ వలన ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్టు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడానికి తోడ్పాటు అందించాలని, నియోజకవర్గం పర్యటనకు రావాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన్నట్లు తెలిపారు.

వైసిపి మండల కమిటీ నియామకం

బూర్జ : వైసిపి అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బూర్జ వైసిపి మండల అధ్యక్షులుగా ఖండాపు గోవిందరావు, ఉపాధ్యక్షులుగా కొరికన వెంకట్రావు, కొంచాడ వెంకట్రావు, జనరల్ సెక్రెటరీలుగా ఎల్.కృష్ణమూర్తి, బి.సూర్యారావు, దేవాది మహేష్, వీధి కోమల, సెక్రెటరీలుగా సిరిపురం శ్రీనివాసరావు, శివాల బాలరాజు, నున్నగుప్పల రామకృష్ణ, ఎన్నేటి రాము, సాకేటి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా మామిడి సుధీష్ణ, గురుబిల్లి శ్రీనివాసరావు, అల్లిపిల్లి నాగేశ్వరరావు, పైల రామకృష్ణ, సీది మన్మధరావు, ఇందిరాపు అనంతరావు, పనుకు గంగాధరరావు, నిమ్మకాయ దైవాదినం, గార రాంబాబు, వియ్యపు భుజంగరావులను నియమితులైనట్టు ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవికుమార్ తెలిపారు.

మాట్లాడుతున్న తవిటయ్య

తెలుగు యువత పట్టణాధ్యక్షునిగా ధర్మరాజురెడ్డి

ఇచ్ఛాపురం : స్థానిక సేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బుధవారం తెలుగు యువత నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగు యువత పట్టణాధ్యక్షునిగా ఆసి ధర్మరాజురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోయల రామారావు, మహిళా అధ్యక్షులుగా నర్తు ప్రసన్న, ప్రధాన కార్యదర్శిగా నందికి ధనలక్ష్మి, మున్సిపాలిటీ క్లస్టర్ ఇన్‌ఛార్జిగా ఆసి లీలారాణి, కో-క్లస్టర్‌గా కాళ్ల దిలీప్ యాదవ్, అధ్యక్ష, కార్యదర్శులుగా పత్రీ తవిటయ్య, నందిగాం కోటిలను ఎన్నుకున్నారు. ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాళ్ల ధర్మారావు, జాని, రెయ్యి జానకీరామ్, దట్టి శ్రీను, శాసన శేఖర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

జగతిలో 'పొలం పిలుస్తోంది'

కవిటి: మండలంలోని జగతి, కరాపాడు గ్రామాల్లో బుధవారం 'పొలంపిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంటల నిర్వహణపై మేదస్సును చిగురింపజేస్తూ వ్యవసాయశాఖ అధికారులు శ్రద్ధగా అవగాహన కల్పించారు. రైతులు శాస్త్రీయ విధానాలను అవలంబించాలన్న సందేశం ఇస్తూ, పంటల నిర్వహణలో జరిగే సాధారణ తప్పిదాలపై స్పష్టతనిచ్చారు. అందులో భాగంగా గట్లపై కంది సాగు, వరి నారుమడి యాజమాన్యం, జీడీ తోటల్లో కొమ్మ కత్తిరింపుల తీరుపై శాస్త్రీయమైన వివరాలు ఇచ్చారు. వ్యవసాయ అధికారి శ్రీదేవి నేతృత్వంలో సాగిన ఎఇఒ శ్రీకళ్యాణ్, విఎఫ్ఎ నీలవేణి పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

స్థానిక విశాఖ ఎ కాలనీ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ సిఎం సహాయనిధి చెక్కులను బుధవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర వైద్యచికిత్స అవసరమైతే, పేదలకు సాయం అందించటంలో సిఎం సహాయనిధి ఉపయోగ పడుతుందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు సిఎంఆర్ఎఫ్‌తో లబ్ధి పొందుతున్నారన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థికస్థోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గం పరిధిలో సిఎం సహాయనిధి కింద 13 మంది లబ్ధిదారులకు రూ.7,46,851 చెక్కులను అందించారు.

నీటి పరీక్షలు తప్పనిసరి

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని ప్రతీ పంచాయతీలో నీటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి సూచించారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఫ్‌టికె కిట్ల ద్వారా నీటి నమూనాలు పరిశీలించి ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో పొందుపరచాలని సూచించారు. డయేరియా నివారణలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇంజినీర్ ప్రవీణ్‌కుమార్, ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపిడిఒ అబ్దుల్ ఖాన్ పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న సిఐ విజయకుమార్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

విద్యార్థినులు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ అవగాహన కలిగి ఉండాలని సిఐ అంబటి విజయకుమార్, శక్తి యాప్ ఇన్‌ఛార్జి ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ అనే అంశంపై బుధవారం అవగాహన కల్పించారు. వివిధ రకాల నేరాలు, స్వీయ రక్షణ, మెలకువపై వివరించారు. అవసరాలకు అనుగుణంగా యాప్‌లను పేర్కొంటూ ఫోన్ నంబర్లను నంబర్లను సంప్రదించాలని సూచించారు. సమాచారం అందుకున్న పోలీసులు సకాలంలో స్పందించి సహాయపడతారన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో ఎలా స్పందించాలో డిజిటల్ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులతో మాక్ డ్రిల్ చేసి చూపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- ఆమదాలవలస

33/11 కెవి పార్వతీశంపేట సబ్‌స్టేషన్‌లోని 11 కెవి వెంకయ్యపేట ఫీడర్ పరిధిలో మరమ్మతులు కారణంగా దెబ్బతిన్న స్తంభాలు, తీగలు మార్చడం, చెట్ల కొమ్మలు తొలగించే క్రమంలో ఈ నెల 4న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మున్సిపాలిటీ పరిధిలో తిమ్మాపురం, జగ్గుశాస్త్రులపేట, ఎపి టిడ్కో, చంద్ర హర్ష ఆక్వా, కెజిబివి స్కూల్, ఆర్ఆర్ గ్రానైట్, అలాగే రూరల్ పరిధిలో మండాది బ్రిక్స్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మండలంలోని గాజుల కొల్లివలస సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్ల పరిధిలో గాజుల కొల్లివలస, చిన్న జొన్నవలస, మునగవలస, అక్కులపేట, శ్రీనివాసాచార్యుల పేట, ఈసర్లపేట, మండాది, రామచంద్రపురం, చిట్టివలస, సైలాడ, ధన్నానపేట, పొన్నంపేట, శ్రీహరిపురం, దివంజీపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు.

పొందూరు: మండలంలోని లోలుగు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఇఇ యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లుకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించడంతో పాటు ఇతర మరమ్మతులను చేపట్టనున్నామని పేర్కొన్నారు. బాణాం ఫీడర్‌లో గల పుల్లాజీపేట, దల్లిపేట, తాణెం, బాణాం, బాపిరాజుపేట తదితర గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

పలాస : మండలంలోని మొగిలిపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పలాసలో రెడ్డిక వీధి, బత్తుల వీధి, పలాస చేపల బజార్, ఎల్లమ్మ తల్లి ఏరియా, శీనవాస నగర్, ఇందిరా గాంధీ సర్కిల్, పురుషోత్తపురం, బడ్డి పోలమ్మ, ప్రభుత్వాస్పత్రి ఏరియా, మున్సిపల్ కార్యాలయం ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ప్రోటోకాల్ పాటించడం లేదు

మాట్లాడుతున్న ఎంపిపి దాను

సోంపేట : పంచాయతీ పరిధిలో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను పిలవకుండా, ప్రోటోకాల్ పాటించకుండా అవమానిస్తున్నారని, దీనిపై

ప్రశ్నించిన సభ్యులు

సమాధానం చెప్పాలని ఎంపిడిఒ ఝాన్సీ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నిమ్మన దాసు అధ్యక్షతన బుధవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు అంశాలపై ప్రశ్నించారు. పంచాయతీరాజ్ పనులు పూర్తి చేసిన బిల్లులు చెల్లించలేదన్నారు. వివిధశాఖల పనితీరుపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, అధికారులు పాల్గొన్నారు.

బుద్ధుని విగ్రహావిష్కరణ

సోంపేట : ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, మాజీ మంత్రి గౌతు శివాజీ కోరారు. స్థానిక మోడల్ స్కూల్‌లో బీన ఆనందరావు నిర్మించిన బుద్ధుడి విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ మ్యాగజైన్ విడుదల చేశారు. అలాగే పాల్‌లాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమకు అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో కూడుకున్న విద్యార్జన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్, శివాజీ

పంటలను పరిశీలిస్తున్న చక్రవర్తి

గిరిజన పంటలు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కాకరగూడ గిరిజనులు పండించిన పంటలను రాష్ట్ర సెంటర్ ఫర్ ఎకనమిక్ సోషల్ స్టడీటీమ్ దిబొత్తం చక్రవర్తి ఆధ్వర్యాన బుధవారం పరిశీలించారు. గిరిజన రైతుల స్థితిగతులు, రసాయన, పురుగు మందులు వాడకం, వాటి ఖర్చులపై 20 మంది రైతులతో ముఖాముఖిగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏయే పంటలు ఎంతెంత విస్తీర్ణంలో పంటలు పండిస్తున్నారు, ఏయే అంతర పంటలు వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే పసుపులో అంతర పంటలు, 25 రోజులు వయసు గల నవధాన్యాలు సాగు క్షేత్రం చూశారు. కార్యక్రమంలో మురళి, హరికృష్ణ, ఎం.టి.సూర్యనారాయణ, డిడిఎంటి జగన్, ఐసిఆర్‌పిలు ధనలక్ష్మి, వెంకటరావులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కొత్తూరు : మండలంలోని కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన పది మంది ఉపాధ్యాయులు ఇటీవల బదిలీ అయ్యారు. సేవలను సేవలను కొనియాడుతూ ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు బుధవారం ఆత్మీక సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా పనిచేస్తూ బదిలీ అయ్యారని అన్నారు. వీరు ఆదర్శవంతమైన బోధనలతో ఉపాధ్యాయ వ్యవస్థకు వన్నెతెచ్చారని అభినందించారు.

చినుకు పడితే చిత్తడే

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండల పరిధిలో నవభారత్ కూడలి నుంచి పాలజీరావుపేట వెళ్లే రహదారి మార్గం గుంతల మయం కావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ కూడలి నుంచి ఐదు గ్రామాల ప్రజలు ప్రయాణం సాగిస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు చీకటి పడితే ఎక్కడ గొయ్యి ఉందో తెలియక ఆటోలు, బైక్‌లు, సైకిల్‌పై ప్రయాణించే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. పలువురు ప్రమాదానికి గురైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గోతులమయంగా ఉన్న రహదారి

కార్గో ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా లక్ష సంతకాల సేకరణ

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రజా అభిష్టానికి వ్యతిరేకంగా ఉద్దానంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి వ్యతిరేకంగా లక్ష సంతకాలు సేకరణకు సిద్ధమైనట్లు కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ, ప్రజా సంఘాల నాయకులు, బాధిత రైతులు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మండలంలోని చీపురుపల్లి పంచాయతీ అనకపల్లిలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోన సీమను తలపించే పచ్చని ఉద్దాన ప్రాంతాన్ని, తీర ప్రాంతాన్ని ధ్వంసం చేసే కార్గో ఎయిర్ పోర్టు వద్దు అంటూ గత కొంత కాలంగా తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నామన్నారు. తమ అభిప్రాయాలను పలు విధాలుగా ప్రభుత్వానికి చెప్తున్నా ప్రభుత్వం మాత్రం తమ గోడు వినిపించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒంటెద్దు పోకడతో తమ బతుకులను రోడ్డున పడేయాలని కంకణం కట్టుకుందని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 5న లక్ష సంతకాలు సేకరణకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ సేకరణకు నాయకులు, ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజల అనుమతి లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా భూ సేకరణ చేస్తామంటే సహించేది లేదని హెచ్చరించారు. మా ప్రాంతంలో పోర్టు

మాట్లాడుతున్న నాయకులు

నిర్ణయం రద్దు అయ్యేంత వరకు పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎయిర్ పోర్టు వ్యతిరేక కమిటీ అధ్యక్షులు కొరమ వాసు, పలువురు నాయకులు సేకరణ చేస్తామంటే సహించేది లేదని వారు హెచ్చరించారు. మా ప్రాంతంలో పోర్టు నిర్ణయం రద్దు అయ్యేంత వరకు పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎయిర్ పోర్టు వ్యతిరేక కమిటీ అధ్యక్షులు కొరమ వాసు, పలువురు నాయకులు జె.అప్పారావు, దున్న హరి, కె.తులసీదాస్, లోకనాథం, రాజు, దమయంతి, జి.లోకనాథం, భాస్కరరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అదే రోజు ఉదయం కొంత మంది వ్యక్తులు ఇతర రాష్ట్రాల నుంచి భారీ యంత్రాలతో సర్వే పేరట ఈ ప్రాంతానికి వచ్చారు. గమనించిన బాధితులు చేరుకొని వాహనాలను నిలుపుదల చేసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోర్టు వద్దు.. ఈ ప్రాంతం ముద్దు ఉంటూ నినాదాలు చేశారు. కాగా, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.